# డొనాల్డ్ ట్రంప్ అమెరికాకు ఎన్నో అధ్యక్షుడు?

## మాదిరి ప్రశ్నలు

**1.** రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అమెరికాకు ఎన్నో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
1) 44 2) 45 3) 46 4) 47

**2.** యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యు.ఎస్.ఎ.) సెనేట్‌కు ఎన్నికైన మొట్టమొదటి భారతీయ – అమెరికన్ ఎవరు?
1) అమీ బెరా 2) కమలా హారీస్
3) రో ఖన్నా 4) ప్రమీలా జయపాల్

**3.** 2016 సెప్టెంబర్‌లో నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) కృష్ణ చౌదరి 2) కె.కె. శర్మ
3) సుధీర్ ప్రతాప్ సింగ్
4) ఆర్.సి. తాయల్

**4.** 2016 సెప్టెంబర్ 28న మరణించిన షిమోన్ పెరెజ్ ఏ దేశానికి అధ్యక్షుడు, ప్రధాన మంత్రి పదవుల్లో పనిచేశారు?
1) లిబియా 2) లెబనాన్
3) సిరియా 4) ఇజ్రాయెల్

**5.** సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) నూతన డైరెక్టర్ జనరల్‌గా 2016 సెప్టెంబర్‌లో ఎవరు బాధ్యతలు స్వీకరించారు?
1) ఒ.పి. సింగ్ 2) సురేందర్ సింగ్
3) అరవింద్ రంజన్
4) బి. దుర్గా ప్రసాద్

**6.** భారత్.. ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే దీర్ఘశ్రేణి (ఎల్ఆర్–శామ్) అస్త్రాలను ఇటీవల పరీక్షించింది. ఈ క్షిపణులను ఏ దేశంతో కలిసి భారత్ అభివృద్ధి చేసింది?
1) రష్యా 2) చైనా
3) ఇజ్రాయెల్ 4) జపాన్

**7.** ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ విద్యుత్ కర్మాగారాన్ని అదాని గ్రీన్ ఎనర్జీ ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించింది?
1) గుజరాత్ 2) మధ్యప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

**8.** 'అల్లో' (Allo) అనే మెసేజింగ్ యాప్‌ను ఇటీవల అభివృద్ధి చేసిన టెక్నాలజీ దిగ్గజం ఏది?
1) శాంసంగ్ 2) యాపిల్
3) మైక్రోసాఫ్ట్ 4) గూగుల్

**9.** భారత క్రికెట్ సీనియర్ సెలెక్షన్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల ఎవరు ఎంపికయ్యారు?
1) గగన్ ఖోడా
2) దేవాంగ్ గాంధీ 3) శరణ్ దీప్ సింగ్
4) ఎం.ఎస్.కె. ప్రసాద్

**10.** అమెరికాలో భారత రాయబారిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) రంజన్ మథాయ్
2) నవతేజ్ సర్నా 3) స్వపన్‌దాస్ గుప్తా
4) నిర్మల్ కుమార్ వర్మ

**11.** 2016 సెప్టెంబర్‌లో ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభలో విడుదల చేసిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) ఆరోగ్య సూచీలో 188 దేశాల్లో భారత్‌కు ఎన్నో స్థానం లభించింది?
1) 143 2) 131
3) 134 4) 139

**12.** ఎస్‌డీజీ ఆరోగ్య సూచీలో అగ్రస్థానంలో ఉన్న దేశమేది?
1) ఐస్‌లాండ్ 2) సింగపూర్
3) స్వీడన్ 4) ఫిన్లాండ్

**13.** భారత్ ఎన్ని అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేయడానికి 2016 సెప్టెంబర్‌లో ఒప్పందాన్ని కుదుర్చుకుంది?
1) 86 2) 56 3) 36 4) 66

**14.** కింది వాటిలో రఫేల్ యుద్ధ విమానాలను తయారు చేసే సంస్థ ఏది?
1) బోయింగ్ 2) ఎంబ్రాయెర్
3) ఎయిర్‌బస్ 4) దసాల్ట్

**15.** బ్రిక్స్ దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం 2016 సెప్టెంబర్‌లో ఎక్కడ జరిగింది?
1) హైదరాబాద్ 2) న్యూ ఢిల్లీ
3) అమృతసర్ 4) పానిపట్

**16.** భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం '7 రేస్ కోర్స్ రోడ్' పేరును ఇటీవల మార్చారు. ఆ రోడ్ కొత్త పేరేమిటి?
1) ఏపీజే అబ్దుల్ కలాం మార్గ్
2) ఏకాత్మ మార్గ్
3) లోక్ కల్యాణ్ మార్గ్
4) గురు గోవింద్ సింగ్ మార్గ్

**17.** 2016 సెప్టెంబర్‌లో టోక్యోలో జరిగిన పాన్ పసిఫిక్ టెన్నిస్ టోర్నమెంట్‌లో మహిళల డబుల్స్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) సానియా మీర్జా, బార్బోరా స్ట్రికోవా
2) చెన్ లియాంగ్, జావో జువాన్ యాంగ్
3) గాబ్రియెలా దబ్రవోస్కి, మారియా జోస్ మార్టినా
4) మియు కాటో, యిఫాన్ జు

**18.** 2016 సెప్టెంబర్ 25న ఎవరి శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు?
1) పండిట్ మదన్ మోహన్ మాలవ్య
2) శ్యాం ప్రసాద్ ముఖర్జీ
3) చక్రవర్తి రాజగోపాలాచారి
4) పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ

**19.** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?
1) 1977 2) 1980
3) 1978 4) 1979

**20.** 2016 సెప్టెంబర్‌లో భారత్‌లో పర్యటించిన జీన్ వైవ్స్ లీ డ్రియన్ (Jean-Yves Le Drian) ఏ దేశ రక్షణ శాఖ మంత్రి?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) స్పెయిన్

**21.** ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం ఏది?
1) ప్రధానమంత్రి ఉజ్వల యోజన
2) దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన
3) దీన్‌దయాళ్ గ్రామ్ జ్యోతి యోజన
4) ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన

**22.** ఇటీవల విడుదలైన 'డెమోక్రాట్స్ అండ్ డిసెంటర్స్' పుస్తక రచయిత ఎవరు?
1) సంజయ్ బారు 2) వినయ్ సీతాపతి
3) డి. సుబ్బారావు 4) రామచంద్ర గుహ

**23.** టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 200 వికెట్లు సాధించిన బౌలర్లలో భారత్



జీకే
అండ్
కరెంట్ అఫైర్స్
ప్రత్యేకం

ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ (37 టెస్టులు) రెండో స్థానంలో నిలిచాడు. అయితే 36 టెస్టుల్లో 200 వికెట్లు తీసిన బౌలర్ ఎవరు?
1) క్లారీ గ్రిమ్మెట్ (ఆస్ట్రేలియా)
2) డెన్నిస్ లిల్లీ (ఆస్ట్రేలియా)
3) చమిందా వాస్ (శ్రీలంక)
4) డేల్ స్టెయిన్ (దక్షిణాఫ్రికా)

**24.** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?
1) అక్టోబర్ 25 2) అక్టోబర్ 27
3) సెప్టెంబర్ 24 4) సెప్టెంబర్ 27

**25.** 2016 సెప్టెంబర్ 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖల సమావేశం ఎక్కడ జరిగింది?
1) విశాఖపట్నం 2) న్యూ ఢిల్లీ
3) జైపూర్ 4) రాయ్‌పూర్

**26.** కింది వాటిలో మూర్తీ దేవి పురస్కార గ్రహీత కొలకలూరి ఇనాక్ రాసిన పుస్తకం ఏది?
1) జీవనయానం 2) చిల్లర దేవుళ్లు
3) అనంత జీవనం 4) మోదుగుపూలు

**27.** 2016 సెప్టెంబర్ 26న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) పీఎస్ఎల్‌వీ – సీ 35 ఉపగ్రహ వాహకనౌకతో ఎనిమిది ఉపగ్రహాలను రెండు కక్ష్యల్లోకి ప్రవేశపెట్టింది. వాటిలో అల్‌శాట్ 1–బి, అల్‌శాట్–2బి, అల్‌శాట్–1ఎన్ ఏ దేశానికి చెందినవి?
1) అల్జీరియా 2) అండోరా
3) ఆంటిగ్వా 4) అల్బేరియా

**28.** భారత్‌లో సెప్టెంబర్ 25న ఏ దినోత్సవంగా జరుపుకొంటారు?
1) జాతీయ ఐక్యతా దినోత్సవం
2) హిందీ దివస్
3) అంత్యోదయ దివస్
4) జాతీయ విద్యా దినోత్సవం

**29.** శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డును ఏ రంగంలో కృషి చేసినవారికి అందజేస్తారు?
1) జర్నలిజం 2) టెలివిజన్
3) గణిత శాస్త్రం
4) సైన్స్ అండ్ టెక్నాలజీ

**30.** 2016 సెప్టెంబర్ 26న ప్రధాని నరేంద్ర మోదీ ఏ సంస్థ ప్లాటినమ్ జూబ్లీ ఉత్సవాలను ప్రారంభించారు?
1) ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)
2) ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
3) కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్
4) ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్

**31.** ఇస్రో ప్రయోగించిన 'ప్రథమ్ శాట్' ఉపగ్రహాన్ని అభివృద్ధి చేసిన విద్యాసంస్థ ఏది?
1) ఐఐటీ బాంబే
2) ఐఐటీ ఖరగ్‌పూర్ 3) ఐఐటీ మద్రాస్
4) ఐఐటీ హైదరాబాద్

**32.** 2016 సెప్టెంబర్ 25న మరణించిన ఆర్నాల్డ్ పామర్‌ను ఏ క్రీడలో ప్రపంచంలోనే అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకరిగా పరిగణిస్తారు?
1) రగ్బీ 2) గోల్ఫ్
3) టెన్నిస్ 4) బాస్కెట్‌బాల్

**33.** 2016 సెప్టెంబర్ 24 – అక్టోబర్ 3 వరకు ఆసియా బీచ్ క్రీడలు ఎక్కడ జరిగాయి?
1) బాలి, ఇండోనేషియా
2) మస్కట్, ఒమన్
3) డా నాంగ్, వియత్నాం
4) హైయాంగ్, చైనా

**34.** 2016 సెప్టెంబర్‌లో టోక్యోలో జరిగిన జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) లీ చాంగ్ వీ (మలేషియా)
2) జాన్ ఓ జోర్గెన్సన్ (డెన్మార్క్)
3) కిదాంబి శ్రీకాంత్ (భారత్)
4) మార్క్ జ్వెబ్లర్ (జర్మనీ)

**35.** 2026లో ఆసియా క్రీడలకు ఏ దేశం ఆతిథ్యమివ్వనుంది?
1) థాయ్‌లాండ్ 2) దక్షిణ కొరియా
3) చైనా 4) జపాన్

**36.** 'ప్లాన్డ్ ఎకానమీ ఫర్ ఇండియా' అనే పుస్తకాన్ని ఎవరు రాశారు?
1) జాన్ మథాయ్ 2) జె.ఆర్.డి. టాటా
3) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
4) జయప్రకాశ్ నారాయణ్

**37.** కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖా మంత్రి ఎవరు?
1) ప్రకాశ్ జవదేకర్
2) హర్షవర్ధన్ 3) అరుణ్ జైట్లీ
4) అనంత్ గీతే

**38.** పసుపు ఉత్పత్తిలో ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న దేశం ఏది?
1) భారత్ 2) చైనా
3) అమెరికా 4) ఫిలిప్పీన్స్

**39.** సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ ఏరోమాటిక్ ప్లాంట్స్ సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) బెంగళూరు 2) షిల్లాంగ్
3) హైదరాబాద్ 4) లక్నో

**40.** కేంద్ర ప్రభుత్వం ఇటీవల సుశీల్ ముహ్నత్‌ను పదవీ విరమణ కంటే నాలుగు రోజుల ముందే తొలగించింది. ఆయన ఏ ప్రభుత్వ రంగ బ్యాంక్‌కు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు?
1) అలహాబాద్ బ్యాంక్
2) బ్యాంక్ ఆఫ్ బరోడా
3) బ్యాంక్ ఆఫ్ ఇండియా
4) బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

**41.** ప్రస్తుత భారత చీఫ్ స్టాటిస్టీషియన్ ఎవరు?
1) టి.సి.ఎ. అనంత్
2) రాజీవ్ మెహతా
3) రాధా బినోద్ బర్మన్
4) మనోజ్ పాండే

**42.** నరేంద్ర మోదీతో ఇటీవల సమావేశమైన డేవిడ్ టేలర్ కింది వాటిలో ఏ కంపెనీకి ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్?
1) జాన్సన్ అండ్ జాన్సన్
2) ప్రొక్టర్ అండ్ గాంబుల్
3) నెస్లే 4) యూనిలీవర్

**43.** ఎస్‌బీఐ బ్యాంకింగ్ అండ్ ఎకనమిక్ సదస్సును 2016 సెప్టెంబర్ 27, 28 తేదీల్లో ఏ నగరంలో నిర్వహించారు?
1) న్యూ ఢిల్లీ 2) హైదరాబాద్
3) ముంబై 4) కోల్‌కతా

**44.** ఇటీవల వార్తల్లో నిలిచిన స్మృతి మంధన ఏ క్రీడాకారిణి?
1) హాకీ 2) కబడ్డీ
3) బ్యాడ్మింటన్ 4) క్రికెట్

**45.** డొమినికన్ రిపబ్లిక్ దేశ కరెన్సీ ఏది?
1) డాలర్ 2) పెసో
3) యూరో 4) ఫ్రాంక్

**46.** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఆవిష్కరించిన 'పీతాంబర్' అనే వంగడం ఏ పంటకు చెందింది?
1) వరి 2) అల్లం
3) పసుపు 4) వెల్లుల్లి

**47.** బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ప్రధాన కార్యాలయం ఏ నగరంలో ఉంది?
1) ముంబై 2) పుణే
3) కొల్హాపూర్ 4) నాగ్‌పూర్

**48.** ఏటా సెప్టెంబర్ 28న ఏవిధంగా జరుపుకుంటారు?
1) ప్రపంచ రేబిస్ దినం
2) ప్రపంచ క్షయ దినం
3) ప్రపంచ కేన్సర్ దినం
4) ప్రపంచ హెపటైటిస్ దినం

**49.** న్యూ వరల్డ్ వెల్త్ అనే సంస్థ రూపొందించిన 'భారత్‌లోని సంపన్న నగరాలు' జాబితాలో ఏ నగరానికి అగ్రస్థానం లభించింది?
1) ముంబై 2) ఢిల్లీ
3) బెంగళూరు 4) హైదరాబాద్

**50.** 1994లో నోబెల్ శాంతి బహుమతిని షిమోన్ పెరెజ్ ఎవరితో కలిసి సంయుక్తంగా అందుకున్నారు?
1) యాసర్ అరాఫత్, ఇజాక్ షమీర్
2) యాసర్ అరాఫత్, ఇజాక్ రాబిన్
3) ఏరియల్ షెరోన్, ఇజాక్ రాబిన్
4) ఇజాక్ రాబిన్, ఇజాక్ షమీర్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 2 | 3) 3 | 4) 4 | 5) 1 |
| 6) 3 | 7) 4 | 8) 4 | 9) 4 | 10) 2 |
| 11) 1 | 12) 1 | 13) 3 | 14) 4 | 15) 2 |
| 16) 3 | 17) 1 | 18) 4 | 19) 2 | 20) 1 |
| 21) 3 | 22) 4 | 23) 1 | 24) 4 | 25) 2 |
| 26) 3 | 27) 4 | 28) 3 | 29) 4 | 30) 3 |
| 31) 1 | 32) 2 | 33) 3 | 34) 1 | 35) 4 |
| 36) 3 | 37) 2 | 38) 1 | 39) 4 | 40) 4 |
| 41) 1 | 42) 2 | 43) 3 | 44) 4 | 45) 2 |
| 46) 3 | 47) 2 | 48) 1 | 49) 1 | 50) 2 |